భారతీయ తత్వశాస్త్రము

డా॥ రాధాకృష్ణన్ "ఇండియన్ ఫిలాసఫీ" కి బులుసు వెంకటేశ్వర్లు గారి తెలుగు వచనానువాదము. 2,600 పుటలు-రెండు భాగాలు భా॥ 1 కి రు 5/- పూర్తిసెట్టు 20/-

వి. వి. & సన్సు, రామారావుపేట, కాకినాడ.

విజయ సింధూరము
స్త్రీల హిస్టీరియా వ్యాధులకు అమృతము
శ్రీకృష్ణ ఆయుర్వేద ఫార్మసీ
కోటూరు

తింటే 'AZEEZBEED' ఫోను: 222
ఎప్పుడు 1900 నం॥ నుంచి ప్రసిద్ధి చెందిన మా 4 గుర్రముల బ్రాండు బీడీలు - సిగారులనే వాడండి.

1948 క్రిడ్ మార్కు చట్టం ప్రకారం క్రిడ్ మార్కు రిజిస్టరయినది. నెం.168024
తయారుచేయువారు:
కె. అబ్దుల్ అజీజ్ సాహెబ్ & సన్స్, వెల్లూరు (N. A.)

★ బొల్లి ★
మేకపాల వగైరా దర్మవ్యాధులకు గ్యారంటీ చికిత్స: క్యాటలాగు సలహాకు నేడే వ్రాయండి.
జి. వి. రెడ్డి & కో., (రిజిష్టర్డు)
శాస్త్రాశ్రమము, గోపాలపురం, తూర్పు గోదావరి జిల్లా, S. R.

శూల హరిణి
అన్నిరకాల కడుపు నొప్పులకు



పై వ్యాధి యొప్పి వంటిశ్వాసనాళ్ల తుంటి యున్నూ యే వయస్సులో యున్నూ యెంతో సోడా పుష్పనీచించి యున్నూ ఆపరేషన్ లేకుండా మందులతో బాగు చేసుకోండి. ప్రఖ్యాతి గాంచిన శూలహారిణి విషయం కొత్తగా చెప్పబలసిన పనిలేదు. 15 గోళీలకు వరి పడు ఖర్చు మాత్రం రు. 20/-; రు. 5/-లు ముందుగా ఆడ్వాన్సు పంపవలెను.
అనుభవ వైద్యశాల - వెల్లూరు.
బ్రాంచి: 177, గోవిందప్పనాయకన్ వీధి, మద్రాసు.



గుత్తి తాలూకా వజ్రకరూరులో 20 వ తేదీని డిప్యూటీ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు శ్రీ అలంపురప్పగారు కట్టించిన ధర్మవైద్యశాలకు ప్రారంభోత్సవం చేశారు. శ్రీ సంజీవరెడ్డిగారి ప్రక్కన వున్నవారు శ్రీ అలంపురప్పగారు

★ విమల ★

రచన
శ్రీ మధిర భానుమూర్తి

మామయ్య శాశ్వతంగా కన్నుమూశాడు. ఎన్ని ఉపచారాలు చేసినా లాభం లేకపోయింది. ఎంత మంది గొప్ప వైద్యుల్ని పిలిపించినా, వారెంతగా కృషి చేసినా మామయ్య దక్కలేదు. బహుశా దేవుడికి కూడా తనపైన తగని పగ కాబోలు నమకుంది విమల. ...కాకపోతే —ఇంక ఏ ఆధారం లేకపోయినా, తండ్రి తనని విస్మరించినా, మరెవరూ తనని ఆదరించకపోయినా ...వాటన్నిటినీ మరపించే ఆదరాభిమానాలతో తనని, తన చెల్లెల్ని, తన తమ్ముణ్ణి కడుపులో పెట్టుకు పెంచిన నారాయుడు మామయ్యని అర్థాంతంగా, ఇంకా తనకు ఏ ఆధారం చూపించకుండానే తీసుకుపోయాడంటే మరేమనుకోవాలి! ఆ భగవంతుడుని గురించి ...ఈ బాధంతా అవ్యక్తంగా పడుతోంది విమల. బయటకు వ్యక్తం చెయ్యలేని బాధ అది. చెప్పేందుకేనా విమల వయస్సు ఎంత? ...ఇంకా నాలుగు నెలలు పోతేగాని పన్నెండు సంవత్సరాలు నిండవు. అంత పసితనంలో రాదగ్గ కష్టమా అది? ...తనతోటి పిల్లలంతా పిలాదర బండి లేకుండా స్వేచ్ఛగా తిరుగుతూ, కేరింతలు కొడుతూ ఆడుకుంటున్నారు. తనకు వాళ్లను చూస్తే అసూయగా వుంది. తనకూడా వాళ్లతో ఆడుకుంటే ఆ అసూయ వుండదేమో! ...కాని తనకు ఎక్కడ వీలవుతుంది? ...ప్రొద్దున లేచినప్పటి నుంచి వంచిన నడుం ఎత్తకుండా పనిచేసినా అత్తయ్య పీదిరించుకోవడం, తిట్టటం మానదు. తన తప్పేమిటో తనకు తెలియదు. తెలియజెప్పమని అడిగే ధైర్యం లేదు. లోపల కుమిలి పోవలసిందే. పరాయి వంచని బ్రతికే తనకు ఆ యింటి యజమానురాలిని కాదంటే రోజు వెడుతుందా? ...తన స్థితి అలా వుంది ఇప్పుడు ...కాని ఎంత ఓపిక పట్టినా ఒక్కొక్కరి విషయం, కోపం వస్తాయి. అలాగని ముందు వెనుకలు ఆలోచించుకుండా తమ ఆగ్రహాన్ని ప్రదర్శిస్తే ఇక తనకూ, తమ్ముడికీ, చెల్లెలికీ ఆ ఇంటిలోనుండే ఆశ కూడా వుండదు. ...అంత పని చెయ్యగల సమర్థురాలు అత్తయ్య. ...ఇన్నాళ్లూ మామయ్య అంటూ వున్నాడు గనక కానీ, లేకపోతే తమను ఏనాడో బయటకు గెంటించి ఉండేది! ...మామయ్య పాపం అమాయకుడు. ఆయనకు పిల్లలంటే తగిని జాలి. కాని ఆయనకు పిల్లలు లేరు. అందుచేతనే తమందరినీ చేరదీసి పెంచటం పీలయింది. లేకపోతే ఆనాడే గెంటించి వుండేది అత్తయ్య. ...అయినా అత్తయ్యది మాత్రం తప్పేముంది? ...ఎవరైనా అంతేగదా! ...తన సవతి తల్లి ఏం చేసింది? పెళ్లాం మాట విని కన్న తండ్రే ఇంట్లోకి రానియ్యకపోతే అత్తయ్య అలా చెయ్యటంలో తప్పేముంది? ...అమాయకుడైనా మామయ్యే మెరుగు నాన్నకంటే. ఎలాగో ఒకలాగు నర్దుబాటు చేసుకుని తల్లిలేని పిల్లల్ని చేరదీసి పెంచాడు. ఆ మాత్రం జాలి, ధైర్యంకూడా లేకపోయాయివాన్నకే ...ఇప్పు డిక తమకు దిక్కేమిటి? ...ఆశ్రయమిచ్చి కడుపులో పెట్టుకు కాపాడిన మామయ్య కాస్తా మాయమయ్యాడు. ఇకముందు గతేమిటో తెలియకుండా వుంది. ...ఆ పసి హృదయం అరాటపడటం మొదలుపెట్టింది. తమ భావిని గురించి తీవ్రంగా ఆలోచించసాగింది.' అలా ఆలోచిస్తూనే కన్ను మూసింది. ఆ నిద్రలో మామయ్య తనను మొదట చెల్లెలు, తమ్ముడితో తీసుకు వచ్చినప్పటి నుంచీ జరిగినవన్నీ, వివరంగా కళ్ల ముందుకు వచ్చాయి. అవి స్మరించుకుంటూ వుండగా మామయ్య బిడ్డార్యం, మామయ్య తమ కోసం పడ్డ కష్టాలు అన్నీ గుర్తుకు వచ్చి పెద్ద ఏడుపు కూడా వచ్చింది. ...ఆ మామయ్యే బ్రతికి వుంటే తమ జీవితాలు ఎలా వుండేవో కదా! ...అనుకుంది ఆ లేత మనస్సు.

* * * *

అప్పటికే విమల చాలా చిన్న పిల్ల. చెల్లెలు నుశీకి పూర్తిగా మూడు నెలల్లైనా నిండలేదు. తమ్ముడు శర్మ అప్పుడే తప్ప టగుడుగులు వేస్తూ తెలసీ తెలియని మాటలు మాట్లాడుతున్నాడు. విమల తల్లికి నుశీలను కన్నప్పటి నుంచి అనారోగ్యంగానే వుంది. అలాగే మూడు నెలలు మంచం మీదే వుంది. ఒక ప్రక్కని తల్లి లేచి తిరగటం జీదని విచారం. మరొక ప్రక్కని తమ్ముడిని ఆడించ వలసిన బాధ్యత. ...ఈ రెండింటితోను ఎక్కడా తీరుబడి వుండేదికాదు విమలకి...అలాగే తమ్ముడిని నమదాయిస్తూ తల్లి దగ్గర కూచునేది. విమల తండ్రి కూడా చాలా ఆదుర్దా పడేవాడు. తల్లి మాట అలా వుండగా విమల ఆరోగ్యం తెడుతుందేమోనని చాలా ఆదుర్దా పడేవాడు. అందుకే "అమ్మకు నెమ్మదిగానే వుంది. నువ్వు వెళ్లి పడుకో అమ్మా!" అనే వాడు తండ్రి ఎన్నో సార్లు. కాని ఆమె వినేది కాదు. ఆ మంచాన్నే అంటి పెట్టుకుని కూర్చునేది ఆహోరాత్రులు. ...మామయ్య కూడా చాలాసార్లు చెప్పి చూశాడు. కాని లాభం లేకపోయింది. ఎవరూ లేనప్పుడు తనను దగ్గరగా పిలిచి తల్లి "అ మ్మా! ...తమ్ముడు చెల్లాయి జాగ్రత్త! ...వాళ్లకు ఏం కావాలో అన్నీ నువ్వే చూడాలి నుమా! ...నేను లేకపోయినా వాళ్లకు ఏ లోటు రానీయకు" అని తనతో తల్లి అన్న మాటలు, అప్పుడు కన్నీళ్ల వారలతో ఎండిన ఆమె ముఖం చూసిన విమల తల్లిని వదిలి వెళ్లలేక పోయింది. ఏమి లోపై కి చెప్పలేదు గాని ఏదో భయంగా తనకు ఎంతో బాధ కలిగింది మరిని అవసరంగా క్రిందపడేసినందుకు. "అనలు ఊయిడను వచ్చి నుశిని ఎత్తుకోమని ఎవరు ఏడ్చారు?" అనుకుంది లోపలే. పరుగెత్తుకు వెళ్లి నుశీలను ఎత్తుకుని వంటపిల్ల... దానికేం తెలుసు? ఎవరేనా లాలన చేసి ఆదరిస్తే కేరింతాలు కొడుతుంది. వీదరిస్తే ఏడుస్తుంది...

నాన్నమాత్రం ఏమీ అనలేదు. కొంచెం విరాకుగా నుశీలకేసి చూసి లోపలకువెళ్లాడు.ఇదంతా చూస్తున్న శర్మ విమల కాళ్ల దగ్గరకు వచ్చి పెనవేసుకున్నాడు. తను, తన తమ్ముడు, చెల్లెలు నాన్నవుంటి వేరయి పోయి నట్టనిపించింది, ఈ క్రొత్త అమ్మాయి అమ్మగా వచ్చాక.

ఆవిడ పేరు సుబ్బలక్ష్మి. ఆవిడ వచ్చాక నాన్న ధోరణి అంతా పూర్తిగా మారింది. ఇదివర కెప్పుడేనా తమ్ముణ్ణి, చెల్లెల్ని పలకరించేవాడు. ఇప్పుడు ఒకసారేనా పలకరించటం లేదు; ఎత్తుకోవటం లేదు సరికదా వాళ్లను చూస్తే విరాగ్గా వుంటున్నాడు. బొత్తిగా వాళ్ల పొరుగు కిట్టటం లేదు. మరి ఆయనలో యింత మార్పు ఎందుకు వచ్చిందో బోధపడటం లేదు విమలకు. కాని విషయం తెలిసి వుండడంవల్ల తనే తప్పుకు తప్పుకు తిరుగుతోంది. పిల్లలను తనతోనే వుంచుకుంటూ.

ఒక వారం రోజు లుండి నాన్న ప్రమాయాణమయ్యాడు. ఆవాళ యింట్లో అందరూ సంప్రదించుకున్నారు. పిల్లలను కూడా తీసుకు వెడతానన్నారు నాన్న. "అప్పుడే ఎందుకు? ...మరి కొన్ని రోజులు ఇక్కడే వుంచ" మన్నారు అమ్మమ్మ, అత్తయ్య కూడా.

"పిల్లకూడా ఎందుకు?" అన్నట్లుమాట్లాడింది సుబ్బలక్ష్మి. మొత్తంమీద నాన్న మాటే నెగ్గింది. తన పిల్లల్ను తనతోటే వుంచుకుంటానన్నాడు. మరునాడు పిల్లలు ముగ్గురూ తండ్రితో వెళ్లారు.

పట్నంలో విమల తండ్రి ఒక చిన్న ఇల్లు అద్దెకు తీసుకున్నాడు. ఇల్లు చిన్నదే అయినా సౌకర్యం బాగానే వుంది. ఆ యింట్లోనే వుండే వారు వెనుక కూడా. అందుచేత యిప్పుడు ఒక్క సుబ్బలక్ష్మికి మినహాయిస్తే ఇంకెవరికీ ఆ ఇల్లు కొత్త కాదు. నుశీలకు ఆ ఇల్లు కొత్తే పాతో తెలుసుకునే వయస్సు లేదు. అన్నీ వెనక అమర్చుకున్నవే గనుక వానయోగ్యంగానే వుంది.

ఆ యింటో అడుగు పెడుతూనే "అమ్మేత్రి?" అని బాబుడు మన్నాడు శర్మ. వాడికి ఆ ఇల్లు చూచేసరికి అమ్మ జ్ఞాపకం వచ్చింది. వాడు ఆ మాట అనేసరికి విమలకు కూడా ఆపుకో లేనంత ఏడుపు వచ్చింది. విమల ఎంతో ప్రయత్నించింది ఆపుకోవాలని. కాని లాభం లేక చివరకు పైకి ఏడ్చింది. పీ ల్లిద్దరినీ చూసిన కంటి పిల్ల గుక్కబట్టింది.

ఇవన్నీ చూస్తున్న సుబ్బలక్ష్మికి ఒళ్లు మండి పోయింది. "శుభమా అని యింట్లో అడుగు పెడుతూంటే యిదేమిటి? ఈ మాయదారి ఏడుపులు... నా ఖర్మ గాని... పీల్లను వెంట బెట్టుకు రావడం ఏమిటి? —పెళ్లికి వెడుతూ పిల్లని వంకబెట్టుకుని వెళ్లినట్టు! ...ఇంకా ఇదొక అవశకునం..." అని పరపరంగా విసుక్కుంటూ అంది.

పిల్లల్ను చూసినప్పుడు ఆయనకు కూడా మొదటి భార్య జ్ఞాపకం వచ్చింది. ఆమె అక్కడే ఆ ఇంట్లోనే తచ్చాడుతున్నట్టుగా కనుపించింది. అవన్నీ ఆలోచిస్తూ పరధ్యాన్నంగా వున్నవాడు భార్య కనురుతూ అన్న మాటలతో మామూలు ధోరణికి వచ్చి నలుగురి కేసీ పరకాయించి చూశాడు.

"అలా చూస్తూ వుండకపోతే వాళ్లకు చెప్పకూడదూ — ఏడవద్దని?..." అంది. "అవును. నిజమే! ఏడవద్దని చెప్పాలి." అనుకుని "ఛా! అదేమిటి? ...తప్పు...ఏడవ కూడదు...ఊరుకోండమ్మా! ...ఇదుగో అమ్మ ...అమ్మకోసం బెంగ ఎందుకూ?..." అన్నాడు ప్రయత్నం మీద. అతనికి తెలుసును తన మాటలు వాళ్ళ బాధని తగ్గించవని. కాని పైకి అలా అనాలి గనకఅన్నాడు

"నాన్నా! నువ్వుకూలా అబద్ధాలు చెప్పుతున్నావు ...మా అమ్మ యిక్కడ లేదు ...ఇది మా అమ్మ కాదు!..." అన్నాడు శర్మ. కుర్రాడైతేనేం నిజం తెలుసుకున్నాడు అనిపించింది.

"అలా అనకూడదు నాన్నా!... తప్పు కాదు? నా చిట్టి శర్మవు కాదూ..." అని గడ్డం పట్టుకున్నాడు తండ్రి. వాడు మాత్రం మరి కాస్త ఏడవటం ప్రారంభించాడు.

"నేను చెప్పినప్పుడు వినకుండా తీసుకొచ్చి ఇప్పుడు ఏమంటే ఏం లాభం?..." అంది సుబ్బలక్ష్మి.

"అలాగ అంటావుగాని వీళ్ళని విడిచిపెట్టి ఎలాగ ఉండటం?—నువ్వే చెప్పు?" అన్నాడు బతిమాలుతున్నట్టుగా.

"అవున్లెండి. పాపం—వాళ్ళని విడిచి పెట్టి ఎలా ఉండగలరు?..."అంటూ రుసరుసలాడుతూ లోపలికి వెళ్ళింది... అతను కూడా ఒకసారి పిల్లల ముఖాల్లోకి చూసి ఆమె వెనకాలే లోపలికి వెళ్ళాడు. పిల్లలనిద్దరిని వెంటబెట్టుకుని నెమ్మదిగా లోపలికి వెళ్ళింది విమల.

ఆ రోజునుంచి విమల జీవితంలో మార్పు వచ్చింది. ఇదివరకల్లా ఆ ఇంటిమీద, ఆ ఇంటి యజమానిమీద, యజమానురాలిమీద కూడా అధికారం చలాయిస్తూ "ఇది కావాలి" అన్నదే అడవుగా, ఆ పన్నువుని పొందగలిగిన విమలకి ఇప్పుడు ఇంట్లో స్వేచ్ఛగా మసిలేందుకు వీలు లేకుండా ఉంది. ఎక్కడ నుంచున్నా, ఎక్కడ కూచున్నా, ఏ పన్నువు ముట్టుకున్నా, ఏ పని చేసినా, ఏ పని చెయ్యక పోయినా... అన్నీ తప్పులే!... ఇదివరకు ఎప్పుడూ ఇక్కడ చెలుబు అయినా అక్కడ పెట్టవలసిన అగత్యం లేని విమల ఇప్పుడు ఇంటెడు పాకీ చేసేసాగింది మళ్ళీ



తను ఒక్కసారి అమ్మ చేతుల్లో ఏడవాలని గంటు వేసింది. ఆ దుర్మార్గుడు అమ్మను దూరంగా లాగేశాడు. తను కింద పడిపోయింది. అమ్మ అసలు కనుపించటం లేదు. దాంతో బయ్యు ఎక్కువైంది. "అమ్మా..." అని ఒక పెద్ద కేక వేసింది. ఆ కేకతో యింటిల్లపాదీ లేచారు. మామయ్య, నాన్న, అమ్మమ్మ... అంతా తన చుట్టూ వున్నారు కన్ను తెరచి చూచేసరికి. "అమ్మేదీ... మా అమ్మేదీ!" అంటూ లేచింది. "ఉందమ్మా! ...రేపు వస్తుంది పడుకో! ఏం భయం లేదు" అన్నాడు మామయ్య. నాన్న ఎందుకో మాట్లాడటం లేదు. అలాగే విమలకేసి చూస్తున్నాడు. "మా అమ్మేది నాన్నా... చెప్పు! నాకు భయం వేస్తూంది" అంది. "మేం అంతా వున్నాం. ఏం భయం లేదు... పడుకో అమ్మా! ...నేను నీ దగ్గరే పడుకుంటాలే!..." అన్నాడు మామయ్య. వెంటనే మామయ్య తన దగ్గర పడుకున్నాడు. అప్పుడు ధైర్యం వచ్చింది విమలకు కొంచెంగా. ఆ రోజున మామయ్యే లేకపోతే ఆ భయంతో విమల యేమయ్యేదో!

ఆ రోజునుంచి ప్రతిరోజూ విమల, శర్మ, నుశీల కూడా మామయ్య దగ్గరే పడుకునేవారు. ఎంత మంచివాడు మామయ్య!...వాళ్లందరకూ మంచి మంచి తాయిలాలు కొనిపెట్టేవాడు. ఖరీదైన బట్టలు కుట్టించేవాడు. తను మాత్రం ఏమీ ఖరీదైన బట్టలు కుట్టించుకునేవాడు కాదు... మామయ్య మాత్రం ఈ ముగ్గురినీ కంటికి రెప్పలాగ కాపాడేవాడు... అమ్మ పోయిన పదిహేను రోజులకే నాన్న ఉద్యోగపు వూరు వెళ్లాడు. అయితే, తమ్ముడు చెల్లెలు పసిపిల్లలవటం మూలాన అంతా మామయ్య దగ్గరే వుంటూ వచ్చారు.

అప్పుడప్పుడు అమ్మ కలలో కనుపించినా గాని మొత్తంమీద మామయ్యతో ఉన్నప్పుడు అమ్మ గుర్తుకు రావటం లేదు. కాలసినవన్నీ మామయ్యే చూస్తున్నాడు. ఈ లోగా నాన్న ఒకటి రెండు సార్లు వచ్చాడు. అమ్మమ్మతోను, మామయ్యతోను ఎంతోసేపు మాట్లాడేవాడు రాత్రిళ్లు రహస్యంగా. నిద్రపోతున్నట్టు నటిస్తూ విమల వాళ్ల మాటలు వినేది. వాళ్లు చెప్పుకునేవి ఏవో పెళ్లి కబుర్లని తెలుస్తున్నాయి గాని ఎవరి పెళ్లిని గురించో మాత్రం చెప్పలేకుండా వుంది.

రెండు నెలలు ఇలాగ జరిగాక ఒకరోజున నాన్న ఇంకో అమ్మాయితో వచ్చాడు. వస్తూనే "విమలా! ఇలా రా అమ్మా!..." అంది క్రొత్తావిడ. తనకు బొత్తిగా తెలువని మనిషి దగ్గరకు చొరవచేసి వెళ్లలేక పోయింది. అమ్మమ్మ చెప్పింది: "మీ అమ్మే! ...వెళ్లమ్మా!" అని. "ఛా! ...ఇదేం అమ్మ? ...తను ఎరగదూ అమ్మను? ...వీళ్లు అంతా యిలా అంటారేం? ...వీళ్లు కెవరకూ తెలియదా? —అమ్మ ఎవరో!..." అనుకుంది. మామయ్య ముఖంలోకి చూసింది ప్రశ్నార్థకంగా. "అవు నమ్మా! ...ఇప్పుడు మీ అమ్మ లూయిడే" అన్నాడు మామయ్య అటో మొన్నరుగా. తనకు ఏదో తెలిసినట్టు అయింది. తనకు కొత్త అమ్మ వచ్చిందన్నమాట. ... ఆ అమ్మ నుశీలను రమ్మని చేతులు జాపింది. ...పాపం! నుశికి ఏం తెలుసు? వెంటనే ఆవిడ చేతుల్లోకి వాలింది. ఆవిడ ఆప్యాయంగా ఎత్తుకుని ముద్దాడింది. ఇంతలో నుశీ ఆవిడ కట్టుకున్న చీరెను పాడుచేసింది. "ఛీ! వెదవ పిల్లలు..." అని పాపను క్రింద పడేసి ఆవిడ చీరను మార్చుకుందుకు లోపలకు పోయింది. నాన్న కేసి కోపంగా చూస్తూ తనకు ఎంతో బాధ కలిగింది మరిని అవసరంగా ఇప్పుడు ఇంటెడు పాకీ చేసేసాగాని మళ్ళీ

'ఆరే!' అన్నాడు. కొద్దికాలంపాటు స్వేచ్ఛగా బ్రతకవచ్చని ఎంతోసంతోషించింది విమల.

విమల, శర్మ, నుశీ కూడా మామయ్యతో వచ్చేశారు. మామయ్య వాళ్ళకి కావలసిన వన్నీ కొని పెట్టేవాడు. అడిగినదే తడవుగా అన్నీ సమకూర్చేవాడు. ఏ పని వాళ్ళని చెయ్యి పిచ్చేవాడు కాదు. అమ్మ బ్రతికి ఉన్నప్పుడు కూడా తాము అంత సుఖపడలేదేమో అనిపించింది విమలకి. అంత అలా ఆదరించేవాడు. ఆయన వ్యాధియం అల్లాంటిది. ఎవరికి ఏ కష్టం వచ్చినా తనదే అనుకుంటాడు.

మామయ్యకు విసుగనేదే లేదు. ఓపిక వాళా ఎక్కువ. ఇక్కడికి వచ్చాక శర్మ ఇదివరకు లాగ ఉండటం లేదు. ఇక్కడి సౌఖ్యాలన్నీ మరికొంచెం గారాబం అబ్బింది. చివరికి పెంకిపట్టు పట్టటం మొదలు పెట్టాడు.... మామయ్య ఏది కావాలంటే అది తెచ్చి పెట్టడం చూసి తనకి తాహాతుకి మించిన కోరికలు కూడా కోరటం మొదలుపెట్టాడు. ఒకసారి పక్కింటివారి అబ్బాయి మూడు చక్రాల సైకిలు త్రొక్కుకుంటూ ఆడుకునేందుకు రావటం చూశాడట. అంతే. తనకు కూడా అలాంటి సైకిలు కొని పెట్టమని మామయ్యని చాలా బలవంతం పెట్టాడు. పైగా సైకిలు తెచ్చి ఇస్తేనేగాని అన్నం ముట్టుకోనని నత్యాగ్రహం చేశాడు. ఇంటో అంతా వయాన్ని భయాన్ని కూడా చెప్పి చూశారు. కాని ఏమీ లాభం లేక పోయింది. మామయ్య వెంటనే వెళ్ళి సైకిలు కొనితెచ్చాడు. తర్వాత అమ్మమ్మ, మామయ్య మాట్లాడుకుంటూండగా తెలిసింది... కొంత అప్పుచేసి ఆ సైకిలు తెచ్చాడని. ఇలాగ అనేక విధాల మామయ్యని శర్మ కష్టపెడుతుంటే విమలకి చాలా కోపం వచ్చి వాడిని నాలుగు వెయ్యాలనిపించేది. కాని తమాయించుకునేది.

ఎలాగున్నా మామయ్య మళ్ళా వాళ్ళని తండ్రి దగ్గరకి తీసుకు వెళాలన్న ప్రయత్నం అనలు చెయ్యలేదు. వాళ్ళు కూడా ఆ ప్రసక్తే తేలేదు. వాళ్ళ ప్రాణానికి ఇక్కడే సుఖంగా ఉంది.

ఇలాగ సుమారు రెండేళ్ళు గడిచాయి. ఈ రెండేళ్ళలో విమలని, శర్మని బళ్ళో జేర్పించాడు. శర్మ విమల వెంట బడికి పోతూ ఉండటం వల్ల ఇంటో అల్లరి కొంత తగ్గింది. చురుకైనవాడు గనక వాడికి చదువు బాగానే అబ్బుతోంది. నుశికి నడవటం, మాట్లాడటం బాగా వచ్చాయి. ఏడో కాలికేసం బాగానే అవుతోంది. చదువుకున్న తర్వాత చేతనయినంతలో అమ్మమ్మకీ, అత్తయ్యకీ సహాయం చేస్తోంది విమల.

ఇంతలో అకస్మాత్తుగా అమ్మమ్మకి జబ్బు చేసింది. ఆ రోగం రావటమే చాలా ఉధృతంగా వచ్చింది. మామయ్య, విమల అనిదనే కాకుండా కూచుని కూచునేవాడు. అత్తయ్య మాత్రం అది అంటువ్యాధి అని భయపడి దగ్గరగా రాకుండా జాగ్రత్తపడేది. ఈ విషయంలో అత్తయ్య మామయ్యని తరుచు హెచ్చరించేది—రోగిష్టి మనిషి దగ్గర ఎక్కువగా మసలవద్దని. మామయ్య వినేవాడు కాదు.... ఈ తగువు ఇలా వుండగానే ఒకనాడు అమ్మమ్మ అదృశ్యమయి పోయింది ఈ లోకంనించి. అనిదకి అంత్యక్రియలు అన్ని యథావిధిగా జరిపించారు.

ఇక అప్పటినుంచి పిల్లల పరిస్థితుల్లో మార్పు వచ్చింది. అత్తయ్య ఆ కారణంగానే కోపం వచ్చింది. ఏ పని చేసినా, ఎంత బాగా చేసినా అనిదే మెప్పు సంపాదించటం కష్టంగా ఉంది. కంటికి కనిపిస్తే చాలు కసురుకుంటుంది. పీళ్ళని అక్కడ ఉంచినందుకు మామయ్యని చాలా మాటలు అనేది. అనిదని సమాధాన పరచటం ఆయనకి చాలా కష్టమయి పోయింది.

సాయంత్రం నాన్న వచ్చిన తర్వాత గాని మామయ్యని వదలలేదు. శర్మ, నుశి కూడా. నాన్న వచ్చాక మామయ్య ఆయనతో చాలాసేపు మాట్లాడాడు. ఆ మాటల సందర్భంలోనే తను పిల్లలని తీసుకు వెళ్ళటానికి వచ్చానని చెప్పి పంపవలసిందిగా కోరాడు నాన్నని. నాన్న 'ఆరే!' అన్నాడు. కొద్దికాలంపాటు స్వేచ్ఛగా బ్రతకవచ్చని ఎంతోసంతోషించింది విమల.

విమల, శర్మ, నుశి కూడా మామయ్యతో వచ్చేశారు. మామయ్య వాళ్ళకి కావలసిన వన్నీ కొని పెట్టేవాడు. అడిగినదే తడవుగా అన్నీ సమకూర్చేవాడు. ఏ పని వాళ్ళని చెయ్యి పిచ్చేవాడు కాదు. అమ్మ బ్రతికి ఉన్నప్పుడు కూడా తాము అంత సుఖపడలేదేమో అనిపించింది విమలకి. అంత అలా ఆదరించేవాడు. ఆయన వ్యాధియం అల్లాంటిది. ఎవరికి ఏ కష్టం వచ్చినా తనదే అనుకుంటాడు.

మామయ్యకు విసుగనేదే లేదు. ఓపిక వాళా ఎక్కువ. ఇక్కడికి వచ్చాక శర్మ ఇదివరకు లాగ ఉండటం లేదు. ఇక్కడి సౌఖ్యాలన్నీ మరికొంచెం గారాబం అబ్బింది. చివరికి పెంకిపట్టు పట్టటం మొదలు పెట్టాడు.... మామయ్య ఏది కావాలంటే అది తెచ్చి పెట్టడం చూసి తనకి తాహాతుకి మించిన కోరికలు కూడా కోరటం మొదలుపెట్టాడు. ఒకసారి పక్కింటివారి అబ్బాయి మూడు చక్రాల సైకిలు త్రొక్కుకుంటూ ఆడుకునేందుకు రావటం చూశాడట. అంతే. తనకు కూడా అలాంటి సైకిలు కొని పెట్టమని మామయ్యని చాలా బలవంతం పెట్టాడు. పైగా సైకిలు తెచ్చి ఇస్తేనేగాని అన్నం ముట్టుకోనని నత్యాగ్రహం చేశాడు. ఇంటో అంతా వయాన్ని భయాన్ని కూడా చెప్పి చూశారు. కాని ఏమీ లాభం లేక పోయింది. మామయ్య వెంటనే వెళ్ళి సైకిలు కొనితెచ్చాడు. తర్వాత అమ్మమ్మ, మామయ్య మాట్లాడుకుంటూండగా తెలిసింది... కొంత అప్పుచేసి ఆ సైకిలు తెచ్చాడని. ఇలాగ అనేక విధాల మామయ్యని శర్మ కష్టపెడుతుంటే విమలకి చాలా కోపం వచ్చి వాడిని నాలుగు వెయ్యాలనిపించేది. కాని తమాయించుకునేది.

ఎలాగున్నా మామయ్య మళ్ళా వాళ్ళని తండ్రి దగ్గరకి తీసుకు వెళాలన్న ప్రయత్నం అనలు చెయ్యలేదు. వాళ్ళు కూడా ఆ ప్రసక్తే తేలేదు. వాళ్ళ ప్రాణానికి ఇక్కడే సుఖంగా ఉంది.

ఇలాగ సుమారు రెండేళ్ళు గడిచాయి. ఈ రెండేళ్ళలో విమలని, శర్మని బళ్ళో జేర్పించాడు. శర్మ విమల వెంట బడికి పోతూ ఉండటం వల్ల ఇంటో అల్లరి కొంత తగ్గింది. చురుకైనవాడు గనక వాడికి చదువు బాగానే అంటుతోంది. నుశికి నడవటం, మాట్లాడటం బాగా వచ్చాయి. ఏడో కాలికేసం బాగానే అవుతోంది. చదువుకున్న తర్వాత చేతనయినంతలో అమ్మమ్మకీ, అత్తయ్యకీ సహాయం చేస్తోంది విమల.

ఇంతలో అకస్మాత్తుగా అమ్మమ్మకి జబ్బు చేసింది. ఆ రోగం రావటమే చాలా ఉధృతంగా వచ్చింది. మామయ్య, విమల అనిదనే కాకుండా కూచుని కూచునేవాడు. అత్తయ్య మాత్రం అది అంటువ్యాధి అని భయపడి దగ్గరగా రాకుండా జాగ్రత్తపడేది. ఈ విషయంలో అత్తయ్య మామయ్యని తరుచు హెచ్చరించేది—రోగిష్టి మనిషి దగ్గర ఎక్కువగా మసలవద్దని. మామయ్య వినేవాడు కాదు.... ఈ తగువు ఇలా వుండగానే ఒకనాడు అమ్మమ్మ అదృశ్యమయి పోయింది ఈ లోకంనించి. అనిదకి అంత్యక్రియలు అన్ని యథావిధిగా జరిపించారు.

ఇక అప్పటినుంచి పిల్లల పరిస్థితుల్లో మార్పు వచ్చింది. అత్తయ్య ఆ కారణంగానే కోపం వచ్చింది. ఏ పని చేసినా, ఎంత బాగా చేసినా అనిదే మెప్పు సంపాదించటం కష్టంగా ఉంది. కంటికి కనిపిస్తే చాలు కసురుకుంటుంది. పీళ్ళని అక్కడ ఉంచినందుకు మామయ్యని చాలా మాటలు అనేది. అనిదని సమాధాన పరచటం ఆయనకి చాలా కష్టమయి పోయింది.

సాయంత్రం నాన్న వచ్చిన తర్వాత గాని మామయ్యని వదలలేదు. శర్మ, నుశి కూడా. నాన్న వచ్చాక మామయ్య ఆయనతో చాలాసేపు మాట్లాడాడు. ఆ మాటల సందర్భంలోనే తను పిల్లలని తీసుకు వెళ్ళటానికి వచ్చానని చెప్పి పంపవలసిందిగా కోరాడు నాన్నని. నాన్న తనకేనా మన ఇంట్లో ఉండుకూ?..." అని బ్రతిమిలాడాడు మామయ్య.

"కారణం చెమయితేనేం?... మీత్రానికి మనని ఉద్ధరిద్దామనుకున్నారుగా!... మన రాత..." నసిగింది విమలమాట.

"రాత మనది కాదు—వాళ్ళది... కాకపోతే పరాయి వంచనుండి నానామాటలు పడవలసిన అవసరం వాళ్ళకేమిటి?..." కొంచెం కోపంగా అన్నాడు మామయ్య.

"అది... అలరికి మాట అనుకునేందుకు కూడా వీలు లేదు.... వాళ్ళు ఇక్కడ ఉండటం నిజమేగాని నేను ఆ మాట పైకి అనటం దోషమైంది.... అయినా అయేది ఎలాగూ అవుతుంది. నా నోటి వెలితేగాని... ఇంకెందుకూ—అనుకోవటం!..." గుసగుసలాడింది అత్తయ్య. వినుకున్నాడో జవాబు చెప్పలేదు మామయ్య. దాంతో ఆ ప్రసంగం ఆగి పోయింది. ఈ మాటలు విన్న విమలకి చివుక్కుమంది. కాని ఏం చెయ్యగలదు?... ఇక్కడ కాదని వెళ్ళేందుకు చోటేది? అక్కడి సవతితల్లి చేత ప్రత్యక్షంగా చీవాట్లు తినే కన్న ఇక్కడే మెరుగనిపించింది. కాని తమ మూలాన మామయ్యకు బాధ వచ్చిందని లోపం ఎంతో కుమిలింది.

అమ్మమ్మ పోయిననాటినుంచి మామయ్య అదో మొన్నరుగా ఉంటున్నాడు. వంట్లో కూడా వెనకటి సత్తువ లేదు. ఆయువు ఆరోగ్యం చెడింది. తరుచు రోజంతా మానేవాడు. ఏదో మందులు స్రింగేవాడు. కాని ఆ వ్యాధి మనిషిని క్రుంగదియ్యటం మానలేదు. అమ్మమ్మ పోయిన రెండు నెలలకే మామయ్య మంచం పట్టాడు. వైద్యులు వచ్చి చూసి అమ్మమ్మకి వచ్చిన జబ్బే మామయ

తారాబలం-చంద్రబలం

1955 డిసెంబర్ 25వ తేదీ ఆదివారంనుంచి డిసెంబర్ 31వ తేదీ శనివారంవరకు

గ్రహస్థితి : వృషభంలో కేతువుసింహంలో గురువు; తులలో కుజుడు; వృశ్చికంలో శని,రాహువులు; ధనుస్సులో సూర్యుడు; బుధుడు 31 వ తేదీ ఉదయం 5గంటల వరకు ధనుస్సులో, తర్వాత మకరంలో; మకరంలో శుక్రుడు; చంద్రుడు మేష, వృషభ, మిథున, కర్కాటకాలలో.

* * * *

బంగారం ధర 28వ తేదీన, 30, 31వ తేదీలలోను పెరుగుగల సూచనలు ఉన్నవి.

వెండిధరలు తగ్గవచ్చు, కానీ ధరలు యీ వారం పెరుగునూ తేజీ మధ్య అవకాశాలు వున్నవి.

మేషం : [అశ్విని, భరణి, కృత్తిక 1వ పా.]

ఈ వారం అరంభపు రోజులలో, వృత్తి, ఉద్యోగ సందర్భాలలో పెద్ద అశాంతి కనబడి, వారం చివర రోజులలో, ఆ అశాంతి అంతా అణగిపోయి ఎక్కువ గౌరవం, ఆదాయం వుండగల మంచి స్థితికి దారి యేర్పడుతుంది. ఈ సందర్భంలో ఇద్దరు అప్తులు మీ నిమిత్తం శ్రమపడి మీకు సహాయం చేస్తారు. ఆహారంలో, డబ్బు బాధ్యతలను పెంచుకొనడం వల్ల, సర్దుబాటు సందర్భంలో కొంత చికాకు ఏర్పడుతుంది. మీ తెందరపాటు వల్లనే, డబ్బు సహాయం చేసే కొందరివల్ల తగినంత సహాయం పొందలేకపోతారు. కోర్టు వ్యవహారాలలో లోగడ యేర్పడిన వ్యత్యాసాలు తొలగిపోయి, ఇప్పుడు తమకు అందుబాటులోకి వస్తుంది. కుటుంబ సమస్యలలో కూడా ఉపద్రవాలు తగ్గి, ప్రశాంతత ఏర్పడుతుంది. 26, 27 తేదీలలో, ధన వ్యయం; మోసగాండ్రు దగ్గరకు చేరటం.

వృషభం : [కృత్తిక 2, 3, 4 పా. రోహిణి, మృగశిర 1, 2 పా.]



ఈవారములో చాలా రకాలుగా శుభం, లాభం జరిగేమాచనలు ఉన్నవి. విశేషంగా శ్రమపడవలసిన అవసరం లేకుండా, విశేషమైన డబ్బుగాని, స్థిరాస్తి గాని సంపాదించుకోదగులుగుతారు. మాట వలుకుబడితో, పెద్ద స్థితిలో వున్నవారివల్ల లౌకిక వ్యవహారాలు పరిష్కరించుకొంటారు. కోర్టు కచేరీలలో కూడా, యీ వారం అనుకూలంగానే వుంటుంది. మంచి స్థితిలో వున్న సమర్థులతో కలిసి, లాభదాయక వైశ్య వ్యాపార సంస్థలను ఏర్పరచి సాగించటంలో చాలా పెద్ద మొత్తాలుగా డబ్బును వినియోగిస్తారు. ఈ వారంలో కుటుంబ శుభకార్య ప్రయత్నాలు గట్టి నిర్ణయానికి వస్తవి. వ్యాపార, ఉద్యోగాలలో అభివృద్ధికి అవకాశం గల కాలమే గాని, ఆ అనుకూలతవల్ల మీరు తృప్తిపడలేరు. శరీరద్రవ్యాలు యొక్క అన్ని బాధ్యతలు మీపైన బడి పనులు కనబడుతున్నవి. పాత్తి కడుపులో నరాల పోటు వంటి అనారోగ్యం కనబడుతుంది. 29, 30 తేదీలలో శ్రమపాటు; గౌరవ వృద్ధి.

మిథునం : [మృగశిర 3, 4 పా. ఆరుద్ర, పునర్వసు 1, 2, 3 పా.]

ఖర్చు డబ్బు ఎక్కువగా కనబడుతుంది. రాబడికి, ఖర్చుకు అందుబాటు కుదరక అంతేకాదు, ఎంతో డబ్బు మీ చేతిలోకి వచ్చినా, అంతకు మించి ఖర్చు అయినా, మీ సుఖానికి గాని, తృప్తికి గాని ఉపయోగపడదు. ఈ వారం పిల్లల ఆరోగ్యం, తృప్తి

JK
ENGINEERS FILES
జె కె
అకురాయి
మీకు కావలసిన వాటికి వ్రాయండి.
మదరాసు-ఆంధ్ర-తమిళనాడు-కొచిన్ స్టేట్సులకు
సోల్ డిస్ట్రిబ్యూటర్లు :
ది జనరల్ ఇంజినీరింగ్ స్టోర్స్
51, అంగేచెట్టివీధి, మదరాసు-1.

మెషినరీ కావాలి
25 యస్. హెచ్. పి. ఇంజను 25 నుండి 30 యస్. హెచ్. పి. కార్నిష్ లేక లాంకషైరు బాయిలర్ 120 నుండి 150 ప్రెజర్ కలది, దరలు, బాయిలర్ సర్టిఫికేటు నకలు పంపుడు. కలిదిండి సుబ్బరాజు, కాడేపల్లిగూడెం.



అందరుకు వాడుసరి
జామా
ఆయిల్ డ్ రబ్
దగ్గు శీతలము మొదలగు బాధలకు

సుఖవిరేచనంబు ఆరోగ్యకరమైన జీవితానికు
మహాబ్రహ్మన్ పెంటు
నూర్జహాన్ స్పెషల్ 2.0.0
సెంబరు 1.8.0
పెరటు
పచ్చివేరు 1.8.0
పిప్పళ్ళు 1.2.0
పిప్పలర 1.4.0
ఆకుపచ్చ పుల్లను దొరకును

కరంగా వుండదు. ఈ వారం చివరి రోజులలో పెద్ద వ్యవహార నిమిత్తంగా, దూరపు ప్రయాణం ఒకటి చేస్తారు; ఆ ప్రయాణం విజయ వంతంగా ఫలిస్తుంది. కొన్ని రాచకార్యాలలో, మీతో సమాన హోదాలో వుండే వారితో అభిప్రాయ భేదాలు వస్తవి; అయినా, ఒక అప్తుని సహాయంతో మీరు నెగ్గగలుగుతారు. అకస్మాత్తుగా, ఇల్లు మొదలైన విలువగల ఆస్తిని కొనే అవకాశాలు వస్తవి. శుభకార్యాలు కలిసి వస్తవి. 26, 27 తేదీలలో, మోసపోవుట; దుబారా ఖర్చులు; 30, 31 తేదీలలో పుణ్య కార్యాలకై ధన వ్యయం, ప్రయాణాలు.

కర్కాటకం : [పునర్వసు-4 వ పాదం, పుష్యమి, ఆశ్లేష]



ఈ వారంలోని మొదటి మూడురోజులు చాలా అశాంతితో గడచేటట్లు కనబడుతున్నది; అనారోగ్యం, కుటుంబంలో యిబ్బందులు, కనబడుతవి. అయితే, కాలంలో వృత్తిలో అభివృద్ధికరమైన మార్పులు వస్తవి. దూర ప్రదేశాల నుంచి అనుకూల వార్తలు వినగలుగుతారు. వారం మధ్యకాలంలో, హఠాత్తుగా, కొన్ని వ్యవహారాలు తల ఎత్తుతవి. సంతానం మూలంగా పెద్ద ఖర్చులు భరించవలసి వస్తుంది; ఎంతో డబ్బు చేతిలోకి వచ్చేటట్లు కనబడుతుంది కాని, చివరి నిమిషంలో చాలా స్వల్పమైన లాభమే దొరుకుతుంది. ఈ వారం, మీ మనస్సులోకి కొన్ని సాధన వ్యాపారాలలో దిగవలెనని అభిలాష వస్తుంది; కాని, అట్టి ఆలోచనల వల్ల లాభం కన్నా నష్టమే ఎక్కువగా వుండేటట్లు కనబడుతుంది. వారం చివర కాలంలో నష్టమలు తోటి సహవాసం లభిస్తుంది. 28, 29 తేదీలలో త్రిప్పటలు; వృత్తిలో శుభ మాచనలు; అప్తుల సహాయం.

సింహం : [మఘ, పుబ్బ, ఉత్తర 1 వ పా)

మీకు వున్న ధైర్య సాహసాలతో, చాలా కాలం నుంచి నెరవేరకుండా వున్న పెద్ద ప్రయత్నాలను, ముఖ్యంగా, వృత్తి, వ్యాపారాలకు సంబంధించిన ప్రయత్నాలను సాధించుకొనటానికి, ఇది అనుకూలమైన కాలంగా కనబడుతున్నది. మీ ప్రయత్నాలలో మీ అప్తులు తగినంత సహాయం చేస్తారు. ఈ సంబంధంలో పెద్ద దూరపు ప్రయాణం కూడా ఒకటి చేయవలసి వుంటుంది. ఆవరపైన డబ్బు, అధికారుల అనుకూలత కూడా అమరుతవి. ఈ ప్రయత్నాలలో ఆసౌఖ్యాన్ని భరించవలసి వుంటుంది. అయితే, విజయప్రదమైన కాలం కావటం వల్ల కష్టం లెక్కలోనికి రాదు. భూములు మొదలయిన విలువగల ఆస్తి, వస్త్రువులు, కొనగలుగుతారు. పిల్లల శుభ, సంతోష కార్యాలు కలిసి వస్తవి. కోర్టు, కచేరీ వ్యవహారాలలో అనుకూలత కలుగుతుంది. 26, 27 తేదీలలో సంఘంలో గౌరవం; పుణ్యకార్యాలు; ఆస్తి వృద్ధి; 30, 31 తేదీలలో ఆనారోగ్యం; అప్తుల నిమిత్తం పెద్ద ఖర్చులు.

కన్య : [ఉత్తర 2, 3, 4 పా. హస్త, చిత్త 1, 2 పా]



ఈ వారంమొదటి సగంకన్నా రెండవ సగం అనుకూలంగా వుటుంది. ఈ సమయంలో కుటుంబ పరిస్థితులలోను, వృత్తిలోను, అనుకూల వాతావరణం ఏర్పడుతుంది. ఈ విషయాలలో కొంత కాలం నుంచి నలిగి వున్న మీ మనస్సుకు, కొంత ఆశ, ఆప్యాయత కూడా ఏర్పడుతవి. పిల్లల శుభ కార్యాల ఆలోచనలకు, అనుకూలత కనబడుతుంది. కోర్టు వ్యవహారాలలో ఈ వారమే పరిష్కారం ఏర్పడక పోయినా, అనుకూలత కలుగుతుంది అనే ధైర్యం ఏర్పడుతుంది. బంధువులు అన్న పేరుతో కొందరు మిమ్ములను ఖర్చులను కల్పించి, శ్రమ కలిగించి వేధిస్తారు. స్థిరాస్తి, వస్త్రువాహనాల అభివృద్ధి ప్రయత్నాలు అందుబాటులోకి వస్తవి. లాటరీ, పట్టా వ్యాపారం వంటి దాగుడుమూతల పనులలో మీరు అనుకొన్నట్లుగా అనుకూలత కలగదు. 26, 27 తేదీలలో పెద్ద ఖర్చులు; అసౌఖ్యం; 29, 30, 31, తేదీలలో డబ్బు రాబడి; సుఖ ప్రయాణాలు, శుభ వార్తలు; అధికారుల వల్ల అనుకూలత.

తుల : [చిత్త 3, 4 పా. స్వాతి, విశాఖ 1, 2, 3 పా]

మీరు ఇబ్బందులలో నుంచి బయట పడటానికి, మీ బంధు మిత్రులు సహాయం చేస్తారు. ఈ సంబంధంలో కుటుంబంలో డబ్బు ఖర్చు చాలా ఎక్కువగా అవుతుంది. ఈ సమయంలో పిల్లల శుభకార్యాలు కూడా కలిసివచ్చే సూచనలు ఉన్నవి. స్థిరాస్తిని వృద్ధి చేయటం, దానివల్ల ఎక్కువ లాభాన్ని పొందటం జరుగుతుంది. వ్యాపారంలో మీతోపాటు వ్యవహరించే వారు మరికొందరు మీతో చేరుతారు. ఈ మార్పు వల్ల వారం మొదటి సగ భాగంలో వృత్తి కార్యకలాపాలు కొంత మందంగా సాగినట్లు కనబడినా రెండవ భాగంలో తృప్తికరంగా, చురుకుగా సాగి, తగినంత లాభ ఫలితం కలుగుతుంది. ఇతరులకు సహాయం చేయటంకోసం మీ స్వంత పనులవల్ల అలక్ష్యం చూపటం జరుగుతుంది. కోర్టు వ్యవహారాలలో అధికారుల వల్ల అనుకూలత కలుగుతుంది. 28, 29 తేదీలలో ఉద్యోగంలో వృద్ధి, లాభాలు; 30, 31 తేదీలలో కుటుంబంలో పెద్ద ఖర్చులు; అప్తులతో సమావేశం.

వృశ్చికం : [విశాఖ 4 వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ.]

లౌకిక వ్యవహారాలలో ఈ వారం చాలా జయప్రదంగా వుంటుంది. అధికారులవద్ద మీ మాటకు విలువ ఎక్కువగా వుండడంవల్ల, ఈ వారం చాలా రోజుల నుంచి నెరవేరకుండా ఉన్న పెద్ద పనులు ఖర్చులు నెర

రూపవాణి

"నటుడు ఏ పాత్రనైనా సమానప్రజ్ఞతో అభినయించగలగాలి"

—శ్రీ ఏ. నాగేశ్వరరావు అభిప్రాయం

"నాకు అభినయమంటేనే యిష్టం. నేను చిత్రాలకు దర్శకత్వం వహించదలచుకోలేదు. దానికి కావలసిన సమర్థత వేరు. ఒక్క తరహా పాత్రలనేగాక అన్నిరకాల పాత్రలను కూడా నిర్వర్తించడమే నా అభిలాష. నాకు యిటువంటి పాత్ర యిష్టం అనేది ఏమీ లేదు. అన్ని రకాల పాత్రలు నాకు యిష్టమే" అని ప్రవిద్వ ఆంధ్ర సినీనటుడు శ్రీ ఏ. నాగేశ్వరరావు అన్నాడు.

'ఆంధ్రప్రభ' ప్రత్యేక ప్రతినిధితో సంభాషిస్తూ తన విజయానికి కార్యదక్షతే కారణమని ఆయన అన్నాడు.

సుమారు 50 తెలుగు, తమిళ చిత్రాలలో నటించి, యిటీవల "దొంగ రాముడు" చిత్రం నిర్మించి పెద్దపేరు సంపాదించుకొన్న శ్రీ అక్కినేని నాగేశ్వరరావు బాల్యంలో - తన ఎదవఏటనే నాటకరంగంలో ప్రవేశించాడు.

అప్పట్లో అతి నాజూకుగావుండే ఆయన ఆకృతి ఆడవేషాలకు బాగా కుదిరింది. ఆడవేషాలువేస్తూ అనేకుల మన్ననలు పొందిన శ్రీ నాగేశ్వరరావును ఒక విఖ్యాత రైల్వే స్టేట్ పారంపద్ధ చూచి ఆ రూపానికి ముగ్ధుడై 'సీతారామ జననం' చిత్రంలో నాయకపాత్రకు 'బుక్' చేసుకొన్నాడు.

ఆడవేషాలకు అలవాటుపడ్డ శ్రీ నాగేశ్వరరావుకు ఒక్కసారిగా మగవేషం నిర్వహించడం చాలా కష్టంగా తోచింది. అయితేనేమి ప్రత్యేక పరిశ్రమచేసి ఆ పాత్రను ఆయన జయప్రదంగా నిర్వహించాడు.

చలనచిత్రాలకు అవసరమైన కొత్త వ్యక్తిత్వాన్ని పెంపొందించుకొన్న శ్రీ నాగేశ్వరరావు 'లైలామజ్ను' లో ప్రేమ విపాసియైన యువకుడుగా, 'సంసారం' చిత్రంలో సమధౌర్జన్యాలకు విభ్రాంతుడైన గ్రామీణుడుగా, 'కన్నతల్లి' చిత్రంలో సోదరుని విద్యాభ్యాసానికి సర్వం సమర్పించి తల్లిని గౌరవించడమే కృత్యంగా పెట్టుకొన్న కుమారునిగా నటించాడు.

వరదేశిలో కూడా ప్రణయ విప్రతీకృతుడైన యువకుని భూమికను నిర్వహించాడు. విప్రనారాయణలో ఆయన -అన్ని భగవద్రూపాన్నే కన్న భక్తుడైనాడు.

ఆయన పాడిగీతం పొందకపోయినా, చలనచిత్ర పరిశ్రమకు సంబంధించినంతవరకు ముఖ్యంగా నటుని బాధ్యతలపై కూలంకష పరిజ్ఞానం, అనుభవం వుంది.

"ఈ రంగంలో రాణించాలంటే మంచి నడవడి, వినయ వివేక వర్తన అవసరం" అని ఆయన అన్నాడు

"మనం చెప్పవలసిన మాటలు, హావ ప్రకటన నేర్చుకుంటే వస్తుందికాని, అభినయం ఒక కళ అని చెప్పకతీరదు. అది నటుడు తాను నిర్వహించబోయే పాత్రను సరిగా అర్థం చేసుకొనగలగడంపైనే ఆధారపడివుంటుంది. ప్రేక్షకుల హృదయాలు స్పందించి పోగల విధంగా ఒక పాత్ర ఉత్పన్నమవనికిగల అవకాశం ఎక్కువగా కథకునిపైన ఆధారపడివుంటుంది. కథకుని హృదయాన్ని సరిగా గ్రహించుకోగలిగితే నటుడు తన పాత్రకు సులభంగా న్యాయం చెయ్యగలడు" అని ఆయన అన్నాడు.

'మాయాలోకం' 'బాలరాజు' 'వల్లాటియుద్ధం' 'పరివర్తనం' మొదలైన చిత్రాలను వేటిని చూసినా శ్రీ నాగేశ్వరరావు అభినయంలో కొత్తదనం కనిపిస్తుంది.

ప్రస్తుతం ఆయన చిత్రమ్ ప్రొడక్షన్స్‌వారి 'శెనాలి రామకృష్ణ', వరసువారి మూవీ చిత్రం, లలితాదాసి 'చరణదాసి' విజయావారి కొత్తచిత్రం. ఏ. వి. ఎం. వారి హిందీచిత్రం, అన్నపూర్ణావారి 'సావిత్రి' చిత్రాలలో నటిస్తున్నారు.

చిత్రజగతి

బర్మా-షెల్ కంపెనీవారిచే రెండు ఫిల్ముల ప్రదర్శనం

మద్రాసు, డిసెంబర్ 23—బర్మా-షెల్ కంపెనీ వారు నిన్న సాయంత్రం "హోటల్ దాస్‌ప్రకాశ్"లో పత్రికా ప్రతినిధులకు విందు చేశారు. ఆ కంపెనీవారిచే నిర్మింపబడిన రెండు డాక్యుమెంటరీ చిత్రాలు—ఒకటి కొలాను గుణంగా మారుతున్న రైతును గురించి, మరొకటి చేనేత పారిశ్రామికుని గురించి ఈ సందర్భంలో ప్రదర్శింపబడినాయి నవి భారతాన్ని ప్రతిభావంతంగా చిత్రిస్తున్న ఈ రెండు డాక్యుమెంటరీలను ఏ త్రికా ప్రతినిధులు మెచ్చుకొన్నారు.

* * * *

ఎం. ఏ. వి. పిక్చర్స్‌వారు 'సంపూర్ణ రామాయణం' చిత్రం తెలుగు, తమిళ భాషలలో నిర్మిస్తున్నారు. శ్రీ నాగయ్య, ఎస్. టి. రామారావు, శివాజీ గణేశన్, జి. వరలక్ష్మి, కుమారి జమున, ఇ వి. సరోజ మున్నగువారు అభినయిస్తున్నారు.

* * * *

విజయావారు తమిళంలో నిర్మించిన 'గుణసుందరి' చిత్రం విడుదల చెయ్యబడింది.

ఈ సందర్భంలో మంచి పేరు వస్తుంది, డబ్బు కూడా వస్తుంది. ఉద్యోగంలో పెరుగుదల వచ్చేటట్లు కనబడినా, మంచి ఫలితం తొందరగా మీ అనుభవంలోకి రాకుండా ఒక వ్యక్తి అడ్డు పడుతూ వుంటాడు. డబ్బు విషయాలలో యీ వారం అనుకూలంగానే వుంటుంది. వారం మధ్య కాలంలోని రెండు మూడు రోజులలో మీకు సంబంధం లేని వ్యవహారపు చిక్కులలోకి మిమ్ములను లాగటానికి ప్రయత్నిస్తారు. జాగ్రత్తగా వుండాలి. 27, 28 తేదీలలో మొండి ఆలోచనలు. స్థిరాస్తివల్ల లాభదాయకంగా వుంటుంది.

కుంభం : [ధనిష్ఠ 3, 4, పా. శతభిషం, పూ. భా 1, 2, 3 పా.]

ఖర్చులు క్రమంగా పెరుగుతవి. రాబడిలో కూడా కొంత పెరుగుదల కనబడినా ఆ రాబడి చాలదు. అందువల్ల మీరు ఇతరులందు నిల్వ తీసుకున్న, దాచిన-ఆస్తి, వస్తువులు మొదలైనవి పూర్తిగా వెచ్చించవలసిన అవసరం రాగల అవకాశములు ఉన్నవి. మీరు చివరకు బలమతో అటువంటి చిక్కును కొంతవరకు తగ్గించటానికి ప్రయత్నించవచ్చును. బంధువుల కోసం, పేరు కోసం శక్తిని మించిన బరువు బాధ్యతలను పైన వేసుకొనవద్దు. మీ చేతి నుంచి ఎంత డబ్బు ఖర్చు అవుతున్నా, మీకు సుఖం, శాంతి తగినంతగా లభించవు. వ్యాపార, ఉద్యోగాలలో గౌరవ, ఆదాయాలకు లోటు కనబడదు. వ్యవహారాలలో జయప్రదంగా వుంటుంది. కుటుంబంలో శాంతి తక్కువ. 28, 29 తేదీలలో పిల్లలవల్ల అశాంతి. ప్రయాణాలు; అధికారులవల్ల లాభ ఫలితం.

మీనం : [పూర్వాభాద్ర 4 వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి]

గడచిన రెండుమూడు వారాలలో కన్నా యీ వారంలో వృత్తి, వ్యాపారాలు ఎక్కువ అనుకూలంగా, లాభదాయకంగా కనబడుతవి. మీరు ఆలోచన బలంతో దూరబారా ఖర్చులను తగ్గించుకొంటే, ఇప్పుడు మన్నున్న మీర్పులు మంచి ఫలితం మీకు, స్పష్టంగా తెలుస్తుంది; అప్పుసివలె కనబడే ఒకవ్యక్తి యొక్క మాటల నేర్పులో మీరు మీ స్వవిషయాన్ని జాగ్రత్తగా చూచుకొనటం మరిచిపోతారేమో నవిపిస్తుంది. ఉద్యోగంలో కొద్దిపాటి పెరుగుదల కనబడుతుంది. ఈ సంబంధంలో మీ నిమిత్తం ఒక మిత్రుడు మీకోసం శ్రమపడి ప్రయత్నం చేస్తాడు. కోర్టు వ్యవహారాలలో అనుకూలత కలుగుతుంది. ఇతర రాచకార్యాలలో కూడా, యీ వారం జయప్రదంగా ఉంటుంది. కుటుంబంలో పుణ్యకార్యాలు నెరవేరుతవి. స్థిరాస్తి వృద్ధిచేసుకొనటానికి సూచనలు కనబడుతవి. 30, 31 తేదీలలో ధనదాయం; సంఘంలో గౌరవం; వివాద కాలక్షేపానికై ఖర్చులు.

—శ్రీ పాతూరి సుబ్బరాయశాస్త్రి,
147, మింట్ స్ట్రీట్, మద్రాసు-1.

భారతీయ కళా ప్రదర్శనం

న్యూయార్క్‌లో ప్రారంభం

న్యూయార్క్, డిసెంబర్ 17—భారతీయ ఇస్లామిక్ సంక్షిప్త కళాఖండాల ప్రత్యేక ప్రదర్శనం ఒకటి న్యూయార్క్ నగరంలోని మెట్రోపాలిటన్ కళా ప్రదర్శనాలయంలో నిన్న ప్రారంభమైంది ఈ ప్రదర్శనం ఫిబ్రవరి 19 వ తేదీ వరకు కొనసాగుతుంది. ఈ ప్రదర్శనంలో సుమారు 200 పెయింటింగ్ లున్నవి. ఏడు శతాబ్దాల కాలంలో తయారయిన కళాఖండాలు యిందులో వున్నాయి.

11 వ శతాబ్దంనుంచి 18 వ శతాబ్దం మధ్య కాలపు ముఖ్యమైన కళా శైలులో ఆంబిక్, వర్జ్యన్, టర్కిష్, భారతీయ శైలులు ముఖ్యమైనవి. వీటన్నిటికీ ఆ ప్రదర్శనంలో ప్రాధాన్యత మియ్యబడింది.

మెట్రోపాలిటన్ కళా ప్రదర్శనాలయం వారు ఇటీవల సంపాదించిన వాటిలో 17 వ శతాబ్దంలో ఇండియాను పాలించిన మొగలీ చక్రవర్తి షాజహాన్ అల్బమ్‌లోని 40 పుటలు కూడా కలవు, అంతేగాక, ఈ ప్రదర్శనంలో అత్యంత ప్రాచీనమైనవిగా భావించబడుతున్న పర్షియన్ సంక్షిప్త కళాఖండాలు కూడా వున్నవి

మెట్రోపాలిటన్ కళా ప్రదర్శనాలయంలోని ప్రాచ్యకళా విభాగానికి క్యూరేటర్‌గా పనిచేస్తున్న డాక్టర్ మారిస్ డైమండ్ ఈ కళా ఖండాలను ఒక క్రమంలో ఏర్పాటు చేశారు. ఈ చిత్రాలు పేర్పేరు శైలుల ప్రకారం, అవి రచించబడిన తేదీల వారీగా ప్రదర్శించబడుతున్నవి.

భారతదేశానికి వినియోగించబడిన విభాగములో భారతదేశాన్ని పరిపాలించిన ముగ్గురు అత్యంత విఖ్యాతులైన మొగల్ చక్రవర్తులు అక్బర్, ఆయన కుమారుడు జహాంగీర్, ఆయన మనుమడు షాజహాన్‌ల కాలంనాటి అత్యుత్తమ చిత్రాలున్నాయి. ఉత్తర భారతదేశానికి చెందిన రాజపుత్ర శైలి చిత్రాలు 17-18 శతాబ్దాల నాటివి కూడా ప్రదర్శించబడుతున్నవి.

అక్బర్ చక్రవర్తి అసాధారణ వ్యక్తులలో ఒకడు. భారతీయ కళా సాంస్కృతిక జీవితాలపైన ఆయన ప్రభావం ఎంతగానో వుంది. పర్షియన్ భాషలోను, తదితర భాషలలోను వ్రాత ప్రతులకు గ్రంథాలకు చిత్రాలు రచిస్తూ ఆయనవద్ద సుమారు నూరు మందికి పైగా చిత్రకారులు నిర్విరామంగా పనిచేస్తూ వుండేవారు. అక్బర్‌వద్ద పనిచేసిన ప్రముఖ చిత్రకారులు అనేక మంది రచించిన చిత్రాలు ఈ మెట్రోపాలిటన్ చిత్రకళా ప్రదర్శనంలో వున్నవి. వర్జ్యన్, హిందూ, యూరోపియన్ సంప్రదాయాల కలయిక ఈ చిత్రాలలో గోచరిస్తున్నది.

మొగల్ సంప్రదాయం ప్రకారం పోర్ట్రెయిట్ చిత్ర రచన జహాంగీర్, షాజహాన్ చక్రవర్తుల కాలంలో ఉచ్ఛస్థాయి నందుకుందనీ, చిత్రాల పేరణ, కళాపోషణ కూడా ఇలాగే వుండేదనీ మెట్రోపాలిటన్, కళా ప్రదర్శనాలయంవారు భావిస్తున్నారు. ఈ చిత్రపర్తు లిద్దరి చిత్రాలు, మొగలాయీ దర్బారు జీవితాన్ని ద్యోతకం చేసే చేదుకలను సంబంధించిన చిత్రాలు కూడా ఈ ప్రదర్శనంలో వున్నవి. అంతేగాక, ఇక్కడ ప్రదర్శించబడుతున్న షాజహాన్ అల్బంలోని చిత్రాలలో ఏరు మన్సూర్ రచించిన పక్షులు, జంతువుల చిత్రాలు వున్నవి. జహాంగీర్ చక్రవర్తి అభిమాన పాత్రుడైన చిత్రకారులలో మన్సూర్ ఒకడు. ఈయనను భారతదేశపు ఆడుబాన్ అంటారు.

ఈ చిత్రాలను గురించి డాక్టర్ డైమండ్ ఇలా అన్నారు. సాంకేతిక దృష్ట్యా చూస్తే జహాంగీర్, షాజహాన్ చక్రవర్తుల కాలంలోని చిత్రకారుల చిత్రాలు ఇప్పుడున్న అత్యుత్తమ సంక్షిప్త చిత్రాలలో కొన్నిగా పరిగణించతగ్గవి. అత్యంత జాగరూకతతో రచించబడిన చిత్రాలవి. ప్రతి చిన్న వివరమూ వీటిలో ఎంతో శ్రద్ధతో చిత్రించబడింది. చిత్రరచన, చిత్రపు తీరు ఎంతో సొంపుగా వున్నవి. యూరోపియన్ పరిభాషలో చెప్పాలంటే ఇవి పారదర్శక చిత్రాలు. నాణ్యంలో ఇవి హోల్బీన్ రచించిన చిత్రాలతో పోల్చతగ్గవి. 17 వ శతాబ్దంలో వీటిలో చాలా చిత్రాలు సేకరించబడినవి. యూరప్‌లో ఇవి ఎంతో ప్రశంసను పొందినవి. వీటిలో కొన్నిటికి రెంబ్రాంట్ డ్రాయింగులు తయారు చేశారు.

షాజహాన్ చక్రవర్తి అల్బమ్‌లో ఆయన దర్బారులోని అత్యుత్తమ కళాకారులు సృజించిన కళాఖండాలు, వారివారి సంతకాలు కలవి కూడా వున్నవి. ఇటువంటి అల్బంలోని 40 పేజీలను మెట్రోపాలిటన్ కళా ప్రదర్శనాలయంవారు ఈ సంతవత్సరంలో కొన్నారు. ఈ నలభై పేజీలు మెట్రోపాలిటన్ కళా ప్రదర్శనాలయంలో ఇప్పుడు ప్రదర్శించబడుతున్నవి. శివోర్కియన్ దర్మసంస్థ వారిచ్చిన డబ్బుతోను, మెట్రోపాలిటన్ కళా ప్రదర్శనాలయపు రోజర్స్‌నిధి వారిచ్చిన డబ్బుతోను వీటిని కొనడం జరిగింది.

అమెరికాలోని ప్రఖ్యాతమైన తొమ్మిది కళా ప్రదర్శనాలయాలవారు, నలుగురు ప్రయివేటు వ్యక్తులు కూడా ఈ కళా ప్రదర్శనానికి తమ చిత్రాల నిచ్చారు.

తమిళనాడు తుపాను బాధితులకు సహాయం

సింగపూర్, డిసెంబర్ 22—స్థానిక తమిళ దినపత్రిక "మురసు" తమిళనాడు తుపాను బాధితుల సహాయార్థమై సేకరించిన నిధినుంచి నేడు 30 000 రూపాయలను మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజనాడార్‌కు పంపించింది.

కౌలాలంపూర్ తమిళ దినపత్రిక "నేసన్"కూడా నిధిని సేకరిస్తున్న సంగతి పాఠకులకు విదితమే. అది ఇంతవరకు 58 000 మలయన్ డాలర్లు సేకరించింది.

కెంవరాజ్ ప్రొడక్షన్స్ వారి 'నల దమయంతి' చిత్రం త్వరితంగా తయారవుతూ వుంది.

నాసిక్ ముద్రణాలయం

సాలీనా 220 లక్షల కాపీలు అచ్చువేయడానికి వసతి

మద్రాసు, డిసెంబర్ 20—నాసిక్‌వద్ద పవిత్ర గోదావరి తీరంలో ఇండియా ప్రభుత్వానికి చెందిన సరికొత్త, అత్యాధునికమైన ప్రింటింగ్ ప్రెస్ వుంది.

1923 తరువాత ఈ ప్రెస్‌లో అత్యాధునికమైన యంత్రాలను ఏర్పాటు చెయ్యడానికి ఇదే ప్రథమం. అన్ని విధాలైన అచ్చుపనులు చేసే యంత్రాలు నెలకొల్పబడ్డాయి. ఈ ప్రెస్‌లో సంవత్సరానికి 220 లక్షల కాపీలు అచ్చువేయవచ్చు. ఈ ప్రింటింగ్ ప్రెస్ ప్రథమ వంచవర్ష ప్రణాళిక ప్రకారం అభివృద్ధి చెయ్యబడింది. ఇటువంటి ప్రెస్సు ఒకటి దక్షిణ భారత దేశంలోను, పేరొకటి పంజాబులోను నెలకొల్పబడుతాయి.

పూనా—నాసిక్ రోడ్డులో వున్న 100 ఎకరాల స్థలంలో వుండి, 130 లక్షల రూపాయల ఖరీదుచేసే ఈ ప్రెస్సు ఈ మధ్యనే పని ప్రారంభించింది. 33 లక్షల రూపాయల ఖరీదుచేసే యంత్రాలు ఇదివరకే అమర్చబడ్డాయి 37 లక్షల రూపాయల ఖరీదుచేసే యంత్రాలు అమర్చబడుతున్నాయి. అమెరికా సాంకేతిక సహకార కార్యాలయంవారు ఈ ప్రెస్సుకు 20 లక్షల రూపాయల విలువగల యంత్రాలు యిచ్చారు.

ప్రెస్సు పనివారికి వీలైనంత ఎక్కువ సౌఖ్యంగా వుండేటందుకు ముద్రణాలయ భవనం అధునిక నిర్మాణ పద్ధతులపై రితైన పనిచెయ్యబడింది. ఈ భవనంలో మూడు నర్వసదుపాయాలు గల భాగాలు వుంటాయి. వీటిలో లెటర్ ప్రెస్సు, ఫొటో లిథో, రోటరీ యంత్రాలు వుంటాయి.

ప్రస్తుతం లెటర్‌ప్రెస్ భాగం పనిచేస్తున్నది. ఫొటో లిథో యంత్రాలు నిర్మింపబడుతున్నాయి. త్వరలో ఈ భాగం పని ప్రారంభిస్తుంది. రోటరీ భాగంకూడా ప్రస్తుతం నిర్మించబడుతూంది. ఇది వచ్చే సంవత్సరం జూన్ నెలనాటికి పూర్తి కావచ్చునని భావించబడుతున్నది.

లెటర్‌ప్రెస్ భాగంలో పుస్తకాలు, పత్రికలు, రిపోర్టులు మొదలైనవి అచ్చు అవుతున్నాయి. ఫొటో లిథో భాగంలో పటరంగుల బొమ్మలుగల కరపత్రాలు మొదలైనవ